



మహబూబాబాద్‌లోని శ్రీరామాలయంలో ఏర్పాటు చేసిన ఎల్‌ఈడీ స్ర్కీన్‌పై బాలరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని వీక్షిస్తున్న భక్తులు

మార్మోగిన రామ నామం



గార్లలో శోభాయాత్ర నిర్వహిస్తున్న భక్తులు

- అయోధ్యలో వైభవంగా బాలరాముడి ప్రాణప్రతిష్ఠ
- అద్భుత ఘట్టాన్ని ఎల్‌ఈడీ స్ర్కీన్‌లపై వీక్షించిన ప్రజలు
- మానుకోటలో ఎమ్మెల్యే మురళీనాయక్, మునిసిపల్ చైర్మన్ రాంమోహన్‌రెడ్డి
- మరిపెడలో ప్రభుత్వ విప్ రాంచంద్రునాయక్, మాజీ ఎంపీ సురేందర్‌రెడ్డి
- నాంచారి మడూరులో మాజీ మంత్రి ఎర్రబెల్లి
- కందికొండలో మాజీ ఎమ్మెల్యే రెడ్యా పూజలు

• శ్రీరామాలయాల్లో భక్తుల ప్రత్యేక పూజలు •



మహబూబాబాద్‌లోని శ్రీరామాలయంలో దీపాలు వెలిగిస్తున్న భక్తులు

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, జనవరి 22 : అయోధ్యలో బాలరాముడి ప్రాణ ప్రతిష్ఠను పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా రామనామం మార్మోగింది. జిల్లాలోని అన్ని గ్రామాల్లో గల శ్రీరామాలయాల్లో సోమవారం ప్రముఖులు, భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అయోధ్యలో మహా అద్భుతంగా ఆవిష్కృతమైన బాలరాముడి దివ్యమంగళ రూపాన్ని భారీ ఎల్ ఈడీ స్ర్కీన్లపై భక్తులు కనులారా వీక్షించి తన్మయత్వం పొందారు. పట్టణ, మండల కేంద్రాలతో పాటు గ్రామాల్లో యువకులు, భక్తులు చిన్నాపెద్ద తారతమ్యం లేకుండా జై శ్రీరామ్... అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీలు చేపట్టారు. గ్రామాల్లో ప్రతి ఇంటికి పంపిణీ చేసిన శ్రీరాములోరి అక్షింతలను అయోధ్యలో బాలరాముడి ప్రాణప్రతిష్ఠ సమయాన ఇంట్లో కుటుంబ సభ్యులంతా తలలపై చల్లుకున్నారు. ఇంటి ముందు రంగురంగుల ముగ్గులు వేశారు. సాయంత్రం ఇళ్ల వద్ద దీపాలు వెలిగించారు. బాలరాముడి ప్రాణప్రతిష్ఠ మహోత్సవాన్ని కన్నుల పండువగా జరుపుకున్నారు.

- శ్రీపార్వతీరామలింగేశ్వర స్వామి ఆలయంలో అర్చకులు రంగావఝ్జల సుధాకరశాస్త్రి, చిట్టా శ్రీకాంత్‌శాస్త్రి వేదమంత్రోచ్చరణల నడుమ శ్రీ సీతారామ కల్యాణాన్ని భక్తిశ్రద్ధలతో జరిపించారు. కార్యక్రమంలో శ్రీరంగం మురళి, పుప్పాల రాజశేఖర్-హైమావతి దంపతులు, బవిరిశెట్టి శ్రీనివాస్, బుక్క శ్రీనివాస్, రవికుమార్, రాజేశ్వర్‌రావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.
- జిల్లా కేంద్రంలో వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్, వాసవీ క్లబ్ మహబూబాబాద్, వాసవి వనిత క్లబ్ సంయుక్తంగా చిన్నారుల వేషధారణ పోటీలు నిర్వహించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన వారికి బహుమతులు అందజేయడంతో పాటు మరో 14 మంది చిన్నారులు



మహబూబాబాద్ శ్రీరామాలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్-ఉమ దంపతులు

కన్సోలేషన్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో దాత వేమిశెట్టి కిషోర్‌కుమార్, సోమ రజనీ, రాధాకృష్ణ, ప్రభాకర్‌రావు, మంజుల, అలేఖ్య, రవికుమార్, లక్ష్మీకాంతారావు, హరి, సంతోష్, సుమన్, కృష్ణారావు, మురళి, కిషోర్, సుమతి, సత్యవతి పాల్గొన్నారు.

- 36వ వార్డులో తాండవకృష్ణ అకాడమీ వ్యవస్థాపకులు ఉదయశ్రీ ఆధ్వర్యంలో విద్యార్థినీ, విద్యార్థులకు నృత్య పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో పాల్గొన్న విద్యా



మరిపెడ రామాలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రాంచంద్రునాయక్

ర్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఎమ్మెల్యే మురళీనాయక్, మునిసిపల్ మాజీ చైర్‌పర్సన్ డాక్టర్ ఉమ, సీపీఐ మునిసిపల్ ఫ్లోర్‌లీడర్ అజయ్‌సారథిరెడ్డి, వార్డు కౌన్సిలర్ నీరజారెడ్డి, నిర్వాహకులు సాదల మనోజ్, లక్ష్మీనారాయణ, నరేందర్‌రెడ్డి, సంజీవరావు, సుభాషిణి, విజయలక్ష్మి పాల్గొన్నారు.

- 17వ వార్డు రామన్నపేట కాలనీ శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో నిర్వహించిన వేడుకల్లో యాళ్ల

అయోధ్య సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎల్‌ఈడీ స్ర్కీన్‌లు

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని శ్రీరామాలయం, మార్వాడీ సత్రం, శ్రీవేణుగోపాలస్వామి దేవాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అయోధ్య సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆలయాల్లో ఎల్‌ఈడీ స్ర్కీన్‌లను ఏర్పాటు చేశారు. అయోధ్యలో కొలువుదీరిన బాలరాముడి విగ్రహ ప్రతిష్ఠ అపురూప ఘట్టాలను భక్తులు కనులారా వీక్షించి పులకించిపోయారు. అనంతరం తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్, మునిసిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్‌రెడ్డి, అర్చకులు కృష్ణప్రసాద్, గుడి రాధాకృష్ణమూర్తి, శ్రీవాత్సవ్, ట్రస్ట్ బాధ్యులు శ్రీరంగం మురళి, శ్యాంసుందర్‌శర్మ, కొండ్లె భద్రి, పున్నంచంద్ మాల్పాని, గోపాల్ గిలడా, ఇందు భారతి పాల్గొన్నారు. మార్వాడీ సత్రం ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమంలో పాల్గొన్న ట్రెయినీ ఐపీఎస్ పండెరే చేతన్ నితిన్ ప్రత్యేక పూజలు చేశారు. మార్వాడీ మంచ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నప్రసాద కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. శ్రీరాముడు, లక్ష్మణుడు, సీత వేషధారణలో ఉన్న చిన్నారులను అభినందించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మురళీనాయక్, డీఎస్పీ సత్యనారాయణ, సీఐ రమేష్, దౌలాగర్ శంకర్, అయోధ్య సేవా ట్రస్ట్ బాధ్యులు పాల్గొన్నారు.

మురళీధర్‌రెడ్డి, నగేష్, వీరునాయక్, కొమరయ్య, శంకర్, బాలునాయక్, నర్సిరెడ్డి పాల్గొన్నారు.

- మహబూబాబాద్ పాతబజారు స్టేషన్ రోడ్‌లో వ్యాపారస్థులు బాలరాముడి వేడుకలు నిర్వహించారు. శ్రీ సీతారామచంద్రస్వామి విగ్రహాల ఊరేగింపు, స్వామి వారి నివేదన, భజనలు, పూజలు చేశారు. అనంతరం 1000 మందికి అన్నప్రసాద వితరణ జరిగింది. కార్యక్రమంలో ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్, ఉమ దంపతులు, మాలె నాగేశ్వర్‌రావు, మాలె యోగీశ్వర్‌రావు, లక్ష్మణ్‌రావు, శ్రవణ్‌కుమార్, శ్రీనివాస్, బాల హేమచందర్, బోనగిరి గిరిధర్‌గుప్తా, వొబిలిశెట్టి శ్రీనివాస్ పాల్గొన్నారు.
- ఈదులపూసపల్లి శ్రీభక్తాంజనేయ స్వామి దేవాలయంలో పంచముఖ ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి ఎమ్మెల్యే మురళీనాయక్-ఉమ దంపతులు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. మునిసిపల్ ఫ్లోర్ లీడర్ వెన్నం లక్ష్మారెడ్డి, కౌన్సిలర్ పోతరాజు రాజు, సర్పంచ్ బావ్‌సింగ్, దూపటి వినయ్, శ్రీపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

వివిధ మండలాల్లో...

మరిపెడ మునిసిపల్ కేంద్రంలోని రామాలయంలో జైశ్రీరామ్

మిగతా 8వ పేజీలో..



తొర్రూరు మండలం నాంచారిమడూరు శివాలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

చికిత్స పొందుతూ రైతు మృతి

- ఈ నెల 19న ఆత్మహత్యాయత్నం



చంద్రయ్య (ఫైల్)

నెల్లికుదురు, జనవరి 22: మండలంలోని మదనతుర్తిలో ఓ రైతు అప్పుల బాధతో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్సై క్రాంతికిరణ్ తెలిపిన ప్రకారం... గ్రామానికి చెందిన వడ్కాపురం చంద్రయ్య(56) తనకున్న 5 ఎకరాల వ్యవసాయ భూమిలో నీటిసౌకర్యం లేక రెండేళ్ల క్రితం బోరు వేయించాడు. ప్రస్తుతం 2 ఎకరాలలో మిరప పంట, 3 ఎకరాలలో వరి సాగు చేశాడు. మిరపకు తెగుళ్లు సోకడంతో పంటనష్టం జరిగింది. దీంతో రూ.2 లక్షల అప్పు అయింది. అప్పు ఎలా తీర్చాలని ఈ నెల 19న తన వ్యవసాయ భూమి వద్ద పురుగుల మందు తాగిన చంద్రయ్య ఇంటికి వచ్చి కింద పడిపోయాడు. గమనించిన కుటుంబ సభ్యులు, గ్రామస్థులు మహబూబాబాద్‌లోని ఏరియా ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతుండగా పరిస్థితి విషమించి సోమవారం మృతి చెందాడు. ఆయనకు భార్య ఉప్పలమ్మ, ఇద్దరు కుమారులు ఉన్నారు. పెద్ద కుమారుడు నరేష్ ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.



శిక్షణ తరగతుల్లో మాట్లాడుతున్న వీరయ్య

మతతత్వ రాజకీయాలు చేస్తున్న బీజేపీ

- సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు సుంకరి వీరయ్య

డోర్నకల్, జనవరి 22 : సమాజంలో మనుషుల మధ్య మతవిద్వేషాలు రెచ్చగొడుతూ బీజేపీ మతతత్వ రాజకీయాలు చేస్తుందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు సుంకరి వీరయ్య విమర్శించారు. డోర్నకల్ మండలం వెన్నారంలో సోమవారం నిర్వహించిన జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులకు ఆయన హాజరై మాట్లాడారు. మతం అనేది వ్యక్తిగత విషయమని, దానిని రాజకీయంగా మలుచుకుని ప్రజల్లో విద్వేషాలు రెచ్చగొట్టడం సమంజసం కాదన్నారు. అయోధ్యలో రామమందిర నిర్మాణాన్ని పూర్తిగా బీజేపీ తన చేతిలోకి తీసుకుందని, ఈ విషయాన్ని చాలా మంది పీఠాధిపతులు వ్యతిరేకించారని గుర్తు చేశారు. అయినా ప్రధాన మంత్రి రానున్న లోక్‌సభ ఎన్నికల్లో లబ్ధి పొందడానికి రామమందిరం నిర్మాణం పేరిట డ్రామా మొదలెట్టారని పేర్కొన్నారు. సీపీఎం కేంద్ర కమిటీ కార్యదర్శివర్గ సభ్యుడు జి.నాగయ్య, జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, నాయకులు శెట్టి వెంకన్న, దాసరి మల్లేశం, ఉప్పనపల్లి శ్రీనివాస్, జాగర్లముడి ప్రసాద్, బొమ్మన అశోక్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మానుకోట మార్కెట్ కమిటీ రద్దు ఎప్పుడో..?

- సీఎం ప్రకటించినా రద్దు చేయకపోవడంపై విమర్శలు



మహబూబాబాద్ అగ్రికల్చర్, జనవరి 22: రాష్ట్రంలో వ్యవసాయ మార్కెట్‌ల కమిటీలను రద్దు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా ప్రకటించిన నేపథ్యంలో జిల్లాలో మాత్రం మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీని రద్దు చేయలే దు. ఈ మార్కెట్ కమిటీ ఇంకా కొనసాగుతూనే ఉంది. ఈ నెల 12న జిల్లాలోని కేసముద్రం మార్కెట్ కమిటీని రద్దు చేస్తున్నట్లు, మార్కెట్ పర్సన్ ఇంచార్జిని నియ మిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి ఎం.రఘునందన్‌రావు ఉత్తర్వులు జారీ చేశారు. అయితే మార్కెట్ కమిటీలను గ్రేడ్‌ల వారీగా రద్దు చేస్తున్నట్లు అప్పట్లోనే అధికారులు ప్రకటించారు. గ్రేడ్-1 స్థాయిలో మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీని మాత్రం సంక్రాంతి పండుగ తర్వాత రద్దు చేస్తామని చెప్పినప్పటికి ఇంకా రద్దు చేయలేదు. ముఖ్యమంత్రి మార్కెట్ కమిటీల రద్దు అని ప్రకటించి 15 రోజులు గడుస్తున్నా.. ఒక మార్కెట్ కమిటీని రద్దు చేసి.. మరో మార్కెట్ కమిటీని రద్దు చేయకపోవడం పట్ల కేసముద్రం మార్కెట్ పరిధిలోని రైతులు విమర్శిస్తున్నారు. డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ మార్కెటింగ్ అధికారి అజ్మీర రాజు ఇప్పటికే కేసముద్రం, తొర్రూరు, వరంగల్ వ్యవసాయ మార్కెట్లకు పర్సన్ ఇంచార్జిగా వ్యవహరిస్తున్నారు. మహబూబాబాద్ మార్కెట్ కమిటీ రద్దు అయితే మళ్లీ ఆయనకే అదనపు బాధ్యతలు ఇచ్చే అవకాశం ఉంది. ఒక్క అధికారికే ఇన్ని అదనపు బాధ్యతలు ఇవ్వడం, ప్రస్తుతం మిర్చి సీజన్ కొనసాగుతుండడంతో ఏ మార్కెట్‌లోనైనా సమస్య వస్తే ఎలా పరిష్కరిస్తారనే సందేహం వ్యక్తమవుతోంది.

ముస్తాబవుతున్న మేడారం

- మహాజాతర పనులు ముమ్మరం
- వనదేవతల సాలహారానికి రంగులు
- వైద్య శిబిరాల ఏర్పాటుకు స్థల సేకరణ

మేడారం, జనవరి 22 : ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో మహాజాతర పనులు చురుగ్గా సాగుతున్నాయి. కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఐటీడీఏ పీవో అంకిత్ పర్యవేక్షణలో అభివృద్ధి పనులు సాగుతుండగా ఆయా శాఖల అధికారులు వాటిలో నిమగ్నమయ్యారు. ఫిబ్రవరి 21 నుంచి నాలుగు రోజులపాటు సమ్మక్క, సారలమ్మ మహా జాతర జరగనుండగా అధికారులు చురుగ్గా పనులు చేపడుతున్నారు. అందులో భాగంగా వనదేవతల సాలహారానికి సోమవారం పెయింటింగ్ పనులు ప్రారంభించారు. తల్లుల గద్దెల ప్రాంగణాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేస్తున్నారు. ప్రాకారం, సాలారం, ప్రధాన గేట్లు, క్యూలైన్లకు రంగులు అద్దుతున్నారు. అదేవిధంగా రంగురంగుల విద్యుద్దీపాలు ఏర్పాటు చేస్తున్నారు.

వైద్య శిబిరాల ఏర్పాటు

మహాజాతరకు హాజరయ్యే భక్తుల కోసం వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో గద్దెల సమీపంలోని కల్యాణ మండపంలో ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేశారు. జాతర సమయంలోనే కాకుండా ముందస్తుగానే భక్తులు భారీ సంఖ్యలో తరలివస్తున్న నేపథ్యంలో వారి సౌకర్యార్థం సుమారు 20 వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని అధికారులు నిర్ణయించారు. అందులో భాగంగా ప్రస్తుతం జంపన్నవాగు వద్ద వైద్య శిరాన్ని ఏర్పాటు చేసేందుకు ములుగు డీఎంహెచ్‌వో అప్పయ్య స్థలాన్ని సేకరించారు. స్థలాన్ని ఉచితంగా ఇచ్చిన రైతు జాలపు అనంతరెడ్డిని ఆయన అభినందించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ మహాజాతరలో వైద్య శిబిరాల కోసం కేటాయించిన స్థలాలను వ్యాపారులు ఆక్రమిస్తున్నారని అన్నారు. జాతర సమయంలో దుకాణాలను తొలగించాలని ఆదేశించారు. ఆయన వెంట వైద్యాధికారులు విజయభాస్కర్, మహమ్మద్, సంజీవరావు, సిబ్బంది సమ్మయ్య, తిరుపతి, ఆశా కార్యకర్తలు ఉన్నారు.



వనదేవతల సాలహారానికి రంగులు వేస్తున్న పెయింటర్స్

స్కూళ్లలో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తాం

- ప్రభుత్వ విప్ జాటోత్ రాంచంద్రునాయక్
- మరిపెడ సీతారాంపూర్ హైస్కూల్ సందర్శన



మధ్యాహ్న భోజన వంటలను పరిశీలిస్తున్న ప్రభుత్వ విప్

మరిపెడ, జనవరి 22: ప్రభుత్వ పాఠశాలల్లో ఇక నుంచి మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రాంచంద్రునాయక్ అన్నారు. మరిపెడ మునిసిపల్ కేంద్రంలోని సీతారాంపూర్ హైస్కూల్‌ను సోమవారం ఆయన సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడి ఇబ్బందులను తెలుసుకున్నారు. డిజిటల్ తరగతి గదులను పరిశీలించారు. మధ్యాహ్న భోజనం వంటలను చూశారు. ఈ సందర్భంగా వంట ఏజెన్సీ నిర్వాహకులు తమకు గత ప్రభుత్వం తొమ్మిది నెలల నుంచి బిల్లులు ఇవ్వలేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన సత్వరం సీఎం రేవంత్‌రెడ్డితో మాట్లాడి వంట ఏజెన్సీల బిల్లులు చెల్లించేలా కృషి చేస్తానని తెలిపారు. పాఠశాలకు క్రీడా ప్రాంగణం లేదని, సరిపడా టాయిలెట్లు లేవని ఎమ్మెల్యేకు ప్రధానోపాధ్యాయుడు రామచంద్రు వివరించారు. ప్రభుత్వ పాఠశాలలకు రానున్నవన్నీ మంచి రోజులేనని చెప్పారు. పదవ తరగతి విద్యార్థులకు తానే స్టడీ మెటీరియల్, పరీక్ష ప్యాడ్స్ అందచేస్తానని, కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. అనంతరం పీఆర్టీయూ డైరీ, చెకుముకి పశ్నపత్రాలను విప్ రాంచంద్రునాయక్ విడుదల చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి : డీఈవో

గూడూరు, జనవరి 22 : వచ్చే పదో తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తమ ఫలితాలు సాధించాలని డీఈవో రామా రావు అన్నారు. గూడూరు మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలను సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలన్నారు. వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఆయన వెంట ఏఎంవో చంద్రశేఖర్ ఆజాద్, ఇంచార్జి హెచ్ఎం సదాశివ, శరత్‌బాబు, హరిశంకర్, మహబూబ్‌అలీ, యాకలక్ష్మి, సులోచన, నిర్మల పాల్గొన్నారు.

దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

- గ్రీవెన్స్‌లో జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్



ఫిర్యాదులను స్వీకరిస్తున్న కలెక్టర్

మహబూబాబాద్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): గ్రీవెన్స్‌లో వివిధ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను ఆలస్యం చేయకుండా త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. మహబూబాబాద్‌లోని కలెక్టర్ కార్యాలయంలో సోమవారం గ్రీవెన్స్ సెల్ నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన వారి నుంచి 82 దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంత ప్రజలు ఎంతో వ్యయ ప్రయాసలకోర్చి జిల్లా కేంద్రానికి వచ్చి గ్రీవెన్స్‌లో తమ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తులు అందజేస్తారని అన్నారు. వాటిని పెండింగ్‌లో పెట్టకుండా త్వరగా పరిష్కరించాలని సూచించారు. ఒకవేళ పరిష్కారం కాకుంటే ఎందుకు కాలేదన్న సమాధానాన్ని దరఖాస్తుదారులకు చెప్పాలన్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ సూచించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్‌వత్సవ్‌టొప్పొ, జడ్పీ సీఈవో రమాదేవి, జిల్లా అధికారులు వరలక్ష్మి, సన్యాసయ్య, రామారావు, సూర్యనారాయణ, సుబ్బారావు, వెంకటరమణ, అంబరీష, రామకృష్ణ, బాలరాజు, లక్ష్మీనారాయణ, సునిత, శ్రావణి పాల్గొన్నారు.

సీఎంఆర్ బకాయిలపై అధికారుల తనిఖీలు

కేసముద్రం, జనవరి 22: కేసముద్రంలోని పలు రైస్‌మిల్లుల్లో సోమవారం జిల్లా సివిల్ సప్లై అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్‌వో రాజేందర్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కస్టమ్ మిల్లింగ్ రైస్(సీఎంఆర్) బకాయిలపై ఈ తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. స్థానికంగా ఐదు మిల్లులు గత ఏడాది ఖరీఫ్, రబీ బకాయిలు ఉన్నట్లు చెప్పారు. ఈ మేరకు మారుతి, ఎంఎస్ మిల్లుల్లో స్టాక్ రిజిస్టర్లను, స్టాకును పరిశీలించి కలెక్టర్‌కు నివేదిక ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆయన వెంట తహసీల్దార్ దామోదర్, సివిల్ సప్లై డీటీ వేణు, ఎంఆర్ఐ బాబు ఉన్నారు.



కేసముద్రంలో మిల్లును తనిఖీ చేస్తున్న జిల్లా అధికారులు

30 నుంచి ఇంజనీరింగ్ మొదటి సెమిస్టర్ పరీక్షలు

కేయూ క్యాంపస్, జనవరి 22 : కాకతీయ యూనివర్సిటీ పరిధిలో జనవరి 30 నుంచి ఇంజనీరింగ్ మొదటి ఏడాది మొదటి సెమిస్టర్ పరీక్షలు నిర్వహిస్తామని కేయూ పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ పి.మల్లారెడ్డి, అదనపు పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ చాడ రాధికారెడ్డిలు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి 30, ఫిబ్రవరి 1, 3, 6 ,8 తేదీల్లో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని తులిపారు. బీటెక్ (సీబీసీఎస్) మొదటి ఏడాది మొదటి సెమిస్టర్ రెగ్యూలర్, సప్లిమెంటరీ అభ్యర్థులందరూ పరీక్షలకు హాజరుకావాలని కోరారు. కేయూ క్యాంపస్ కో ఎడ్యుకేషన్ ఇంజనీరింగ్ కళాశాల, కేయూ క్యాంపస్ మహిళ ఇంజనీరింగ్ కళాశాల, మంచిర్యాల ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో పరీక్షల కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

నర్సింగ్ ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

హనుమకొండ రూరల్, జనవరి 22: తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్ కామ్) జపాన్‌లో నర్సింగ్ ఉద్యోగాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి ఎం.మల్లయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 24వ తేదీన ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్ నిర్వహిస్తోందని బీఎస్సీ నర్సింగ్, జీఎన్ఎం, ఏఎన్ఎం, డిప్లొమా పూర్తి చేసిన వారు అర్హులని పేర్కొన్నారు.

జాతీయ స్వచ్ఛాగ్రహి అవార్డుకు ఎంపిక

జంగాలపల్లి సర్పంచ్ దంపతులకు ఢిల్లీ నుంచి ఆహ్వానం


అనిత-వినయ్‌కుమార్

ములుగు, జనవరి 22: ములుగు మండలం జంగాలపల్లి సర్పంచ్ మసర గాని అనిత, ఆమె భర్త వినయ్‌కుమార్‌కు అరుదైన అవకాశం దక్కనుంది. ఈనెల 26న ఢిల్లీలో జరిగే గణతంత్ర వేడుకలకు ప్రత్యేక అతిథులుగా పాల్గొనాలని కేంద్ర ప్రభుత్వం ఆహ్వానించింది. స్వచ్ఛభారత్ మిషన్‌లో భాగంగా గ్రామంలో పారిశుధ్య పనులను విజయవంతంగా చేపట్టడం, ప్రభుత్వ పథకాలను అమలు చేయడంలో వంద శాతం చేపట్టడంతో స్వచ్ఛాగ్రహి అవార్డుకు ఎంపిక చేశారు. ఐదు వేల మంది జనాభా, 2,860 మంది ఓటర్లు, 1,150 ఇళ్లు కలిగిన జంగాలపల్లిలో ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి, అన్ని వీధుల్లో అంతర్గత రోడ్లు, సైడ్‌డ్రెయినేజీల నిర్మాణం జరిగింది. ఇటీవల గ్రామాన్ని సందర్శించి స్వచ్ఛభారత్ కేంద్ర బృందం దీనిపై సంతృప్తి వ్యక్తం చేసింది. బృందం సభ్యులు ఇచ్చిననివేదిక ఆధారంగా సర్పంచ్ దంపతులకు పురస్కారం దక్కనుంది. రాష్ట్రవ్యాప్తంగా ఐదు గ్రామపంచాయతీలు, ఇద్దరు రాష్ట్ర కోఆర్డినేటర్లు ఈ అవార్డుకు ఎంపిక కాగా ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి జంగాలపల్లి పంచాయతీ ఒక్కటే ఉండటం విశేషం. ఈనెల 24 నుంచి 29 వరకు ఢిల్లీ పర్యటన కొనసాగనుండగా సర్పంచ్ అనితతో పాటు ఆమె భర్త వినయ్‌కుమార్ పాల్గొననున్నారు.

నేడు కేడీసీలో అతిథి

అధ్యాపక పోస్టులకు ఇంటర్వ్యూలు

కేయూ క్యాంపస్, జనవరి 22 : హనుమకొండ కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అప్లికేషన్స్, మైక్రో బయాలజీ సబ్జెక్టుల్లో ఒక్కో పోస్టుకు అతిథి అధ్యాపకులుగా పనిచేసేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.రాజిరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పీజీలో 55 శాతం మార్కులతో పాటు నెట్, స్లెట్, పీహెచ్‌డీ కలిగిన వారికి ఎంపికలో ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ఆసక్తి, అర్హత ఉన్న అభ్యర్థులు జనవరి 23న మంగళవారం ఉదయం 11 గంటలకు ధృవపత్రాలతో పాటు ఒక సెట్ జిరాక్స్ పత్రాలతో ఇంటర్వ్యూలకు కళాశాలలో హాజరు కావాలని కోరారు.

నరికివేత సరే, తొలగింపేది..?

● విద్యుత్‌శాఖ - జీడబ్ల్యూఎంసీ మధ్య 'ట్రీ వార్' ● రోడ్ల పక్కనే రోజుల తరబడి చెట్ల కొమ్మలు
● తరలింపు మీదంటే మీదని ఇరు సంస్థల దాగుడుమూతలు ● సమన్వయ లోపంతో నగరవాసుల ఇబ్బందులు


వడ్డెపల్లి టీచర్స్ కాలనీలో రోడ్డుకు ఇరువైపులా పడి వున్న చెట్ల కొమ్మలు

జీడబ్ల్యూఎంసీ(హనుమకొండ సిటీ), జనవరి 22: విద్యుత్ వైర్లకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను నరికివేస్తున్న విద్యుత్‌శాఖ.. ఆ తర్వాత వాటి తొలగింపును మాత్రం విస్మరిస్తోంది. నరికిన చెట్ల తొలగింపు వ్యవహారం బల్దియా, విద్యుత్ శాఖ మధ్య వివాదంగా మారింది. ఈ బాధ్యత మీదంటే.. మీదే అంటూ రెండు శాఖలు ఒకరిని ఒకరు నిందించుకుంటున్నాయి. రెండు శాఖల తీరుతో నగరవాసులు మాత్రం చెట్ల కొమ్మల నరికివేతతో సమస్యలను ఎదుర్కొంటున్నారు. రోజుల తరబడి చెట్ల కొమ్మలు తొలగించకపోవడంతో కాలనీ వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

జీడబ్ల్యూఎంసీ, విద్యుత్‌శాఖల మధ్య..

నరికిన చెట్ల కొమ్మలను ఎవరు తొలగించాలనే వ్యవహారం కొన్నేళ్లుగా పరిష్కారం కావడం లేదు. విద్యుత్ శాఖ, బల్దియాల మధ్య ఈ అంశం పెద్ద రగడగానే పరిణమించింది. ఇరుశాఖలు పరస్పరం సహకారం, సమన్వయంతో వ్యవహరించడం లేదు. దీంతో సమస్య తీవ్రమై రెండు శాఖల మధ్య వార్ జరుగుతోంది.

విద్యుత్ శాఖ నిర్లక్ష్యం

విద్యుత్ శాఖ నరికిన చెట్ల కొమ్మలను తొలగించడం లేదు. ట్రీ కటింగ్ పేరుతో ఇష్టారాజ్యంగా చెట్ల కొమ్మలను నరికివేసి కాలనీల్లోని ఇళ్ల ముందే పడవేసి వెళ్తున్నారు. ఇదేమిటని కాలనీవాసులు ప్రశ్నిస్తే కూడా చెట్ల కొమ్మలు నరికిన వారు దురుసుగా సమాధానం ఇస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తరువాత తీస్తామని.. లేదంటే బల్దియా వారు తీస్తారంటూ సమాధానమిస్తున్నారు. మరోవైపు విద్యుత్ శాఖ వ్యవహారం బల్దియా తలనొప్పిగా మారింది.

బాధ్యత మరుస్తున్న విద్యుత్ శాఖ

వాస్తవానికి సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్, స్వచ్ఛభారత్ మార్గదర్శకాల మేరకు చెట్ల కొమ్మలు నరికిన తరువాత విద్యుత్ శాఖ మాత్రమే వాటిని తొలగించాల్సి ఉంటుంది. లేనిపక్షంలో జీడబ్ల్యూఎంసీకి తొలగింపు చర్యల నిమిత్తం పన్ను చెల్లించాల్సి ఉంటుంది. ఈ విషయంలో ఇంటింటి నుంచి చెత్త సేకరణ, పన్ను మదింపు అంశాన్ని జీడబ్ల్యూఎంసీ ఉదహరిస్తోంది. ఇంటి నుంచి చెత్త సేకరణకు గాను ఆస్తిపన్నులో చెత్తపన్నును కలిపి వసూలు చేస్తున్న సంగతిని జీడబ్ల్యూఎంసీ ప్రస్తావిస్తోంది. ఇదేక్రమంలో విద్యుత్ శాఖ కూడా బల్దియా ద్వారా తొలగింపు జరగాలనుకుంటే ఈ మేరకు పన్ను రూపంలో చెల్లించాల్సి ఉంటుందని జీడబ్ల్యూఎంసీ స్పష్టం చేస్తోంది. అలాకాకుండా పన్ను విధించకపోవడం, సొంతంగా కొమ్మలను తొలగించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

రూ.15లక్షల చెల్లింపు నోటీసుల జారీ

చెట్ల తొలగింపు జరిపిన క్రమంలో ఈ మేరకు రూ.15లక్షల పన్ను మదింపు విద్యుత్ శాఖకు జరిగింది. ఇటీవలే ఈ డిమాండ్ నోటీసులను విద్యుత్ శాఖకు జీడబ్ల్యూఎంసీ అందచేసినట్లు తెలిసింది. దీనిపై విద్యుత్‌శాఖ స్పందించడం లేదని బల్దియా చెబుతోంది. నిబంధనల మేరకు చెట్ల కొమ్మలు నరికిన క్రమంలో ఆ చెత్త తొలగింపు బాధ్యత విద్యుత్‌శాఖదే.. లేనిపక్షంలో తొలగింపు చేపట్టిన బల్దియాకు పన్ను అయినా చెల్లించాల్సి ఉంది.

కానీ విద్యుత్ శాఖ తీరు మాత్రం నగరవాసులకు సమస్యను తెచ్చిపెడుతోంది. ఒక డివిజన్‌లో విద్యుత్ శాఖ తొలగించిన కొమ్మలను తీసుకెళ్లేందుకు రోజుకు పది ట్రాక్టర్ ట్రిప్పులు అవసరం అవుతుందని బల్దియా చెబుతోంది. డివిజన్‌కు ఒకే ట్రాక్టర్ కేటాయింపు వల్ల ఈ సమస్య మరీ తీవ్రం అవుతోంది. చెట్ల తొలగింపునకే ట్రిప్పులు సరిపోకపోవడంతో రోజు వారి తొలగించే చెత్త మరో సమస్య బల్దియాకు ఎదురవుతోంది. పెద్ద పెద్ద కొమ్మలను ఇష్టారాజ్యంగా కాలనీల్లో రోడ్లపై పడవేయడం, ఆకులు ఎండి ఆ చెత్త ఇళ్లలోకి రావడం, చెట్లకొమ్మలు రోడ్లపై ఉండడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఈ రెండు శాఖ మధ్య సమన్వయం లోపం నగర వాసులకు శాపంగా పరిణమించింది. జీడబ్ల్యూఎంసీ కమిషనర్, ఎన్‌పీడీసీఎల్ ఉన్నతాధికారులు చర్చించుకొని సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

నేటి నుంచి శ్రీలక్ష్మినరసింహుడి బ్రహ్మోత్సవాలు

గీసుగొండ, జనవరి 22: గీసుగొండ శ్రీలక్ష్మినరసింహస్వామి జాతర బ్రహ్మోత్సవాలు మంగళవారం నుంచి వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ ఏనుగులు సాంబరెడ్డి, అర్చకులు అర్చకులు వేదాంత వెంకటనరసింహాచార్యులు, మురళీకృష్ణమాచార్యులు తెలిపారు. 23న గీసుగొండ గ్రామంలోని ఆలయం నుంచి గుట్టపైకి ఉత్సవమూర్తులు చేరుట, కల్యాణోత్సవం, 24న హోమబలిహరణం, 25న పూర్ణాహుతి, రాత్రి జాతర బండ్లు తిరుగుట, మొక్కులు సమర్పించుట, 26న కేశఖండన, పుష్పయాగం, 27న ఉత్సవమూర్తులు గ్రామాలయానికి పునఃప్రవేశం జరుగునని వారు వివరించారు.

మైనారిటీ గురుకులంలో ప్రవేశాలకు ఆహ్వానం

శంభునిపేట, జనవరి 22 : శంభునిపేట దూపకుంట రోడ్‌లోని తెలంగాణ మైనారిటీ బాలికల గురుకులంలో 5వ తరగతి, ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలు పొందవచ్చని ప్రిన్సిపాల్ తాళ్ళ నీలిమాదేవి అన్నారు. సోమవారం గురుకులంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 5వ తరగతితో పాటు ఇంటర్‌లో ఎంఈసీ, సీఈసీ గ్రూపుల్లో ప్రవేశాలకు మైనారిటీ, నాన్ మైనారిటీ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. 6,7,8 తరగతుల్లో మైనారిటీలకు బ్యాక్‌లాక్ ఖాళీలను భర్తీ చేయటానికి అర్హులైన వారి నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామన్నారు. సంబంధిత ప్రభుత్వ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. వివరాలకు 77804 02391 ఫోన్ నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

మహాజాతరలో సేవలకు అవకాశం ఇవ్వండి

దేవాదాయ శాఖకు సింగరేణి కార్మికుల వినతి

మేడారం, జనవరి 22 : మేడారం మహా జాతరలో ఉచితంగా స్కౌట్ సేవలు అందించడానికి తమకు అవకాశం ఇవ్వాలని సింగరేణి భూపాలపల్లి ఏరియా కార్మికులు అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ములుగు కలెక్టర్ ఇలా త్రిపాఠి, దేవాదాయ శాఖ మేడారం కార్యనిర్వాహక అధికారి రాజేంద్రంకు సోమవారం వినతిపత్రం అందజేశారు. గత జాతరలో జంపన్నవాగు పరిసరాల్లో భక్తులకు 90 మంది కార్మికులతో భక్తులకు ఉచిత సేవలు అందించామన్నారు. అవకాశం కల్పిస్తే ఈసారి మహాజాతరలో కూడా సేవలు అందిస్తామన్నారు.

బండారి సింగిడిలో కొమురవెల్లి

ఘనంగా పట్నంవారం పెద్దపట్నం, అగ్నిగుండాలు

నిప్పుల్లో చిందేసిన శివసత్తులు, పోతరాజులు, భక్తులు


అగ్నిగుండంలో చిందేస్తున్న శివసత్తులు, భక్తులు

చేర్యాల, జనవరి 22: కొమురవెల్లి మల్లిఖార్జునస్వామిని స్తుతిస్తూ శివసత్తులు, పోతరాజులు, భక్తులు కణకణమని రగిలే నిప్పుల్లో చిందులేసి మైమరచిపోయారు.. దేవుడు..మల్లన్న దేవుడు... అంటూ స్వామివారి నామస్మరణతో అశేష భక్త జనులు పులకించారు. దేవదేవుడి ఆవాహనంతో చేతిలో వీరకోలతో సిగమూగుతూ అగ్నిగుండాలు దాటి తన్మయత్వం చెందారు. భక్తిపారవశ్యంలో కొముర వెల్లి ఓలలాడింది. కొమురవెల్లి మల్లిఖార్జునస్వామి బ్రహ్మోత్సవాల ప్రారంభంలో భాగంగా పట్నంవారాన్ని పురస్కరించుకుని హైదరాబాదుకు చెందిన యాదవ సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఆలయతోటబావి ప్రాంగణంలో మల్లన్నకు అత్యంత వైభవోపేతంగా పెద్దపట్నం వేసి అగ్నిగుండాలు నిర్వహించారు.

యాదవపూజారులు పసుపు, కుంకుమ, పచ్చ, బియ్యంపిండి, సునేరు, పంచ రంగులతో పెద్దపట్నాన్ని సర్వాంగసుందరంగా తీర్చిదిద్దారు. వంటచెరుకుతో అగ్నిగుండాలను తయారుచేశారు.పెద్దపట్నానికి చిత్రకన్ను అమర్చి గుమ్మడి కాయలను అష్టదిక్కాలకు లకు అలంకరించారు. మల్లన్న చరిత్ర, మహిమలను వివరిస్తూ యాదవపూజారులు ఒగ్గుకథను ఆలపించగా భక్తులు జయజయధ్వానాలు చేయడంతో ఆలయపరిసరాలు ప్రతిధ్వనించాయి. భక్తిప్రపత్తులతో వేస్తున్న పట్నాన్ని తిలకిస్తూ అశేష భక్తజనం పులకించిపోయారు. భక్తులు మల్లన్నను స్మరిస్తూ బండారిని వంటినిండా ధరించడంతో ఆలయ పరి సరాలన్నీ పసుపుమయంగా మారింది. పట్నం వేయడం, అగ్నిగుండాలను తయారు చేయడం పూర్తికాగానే గర్భాలయంనుంచి అర్చకులు మహదేవునిమల్లికార్జున్ తదితరులు ఉత్సవవిగ్ర హాలను పోలీసు బందోబస్తు నడుమ తీసుకు వచ్చి పట్నంచుట్టూ ప్రదక్షిణలు చేశారు. యాదవులు గుమ్మడికాయలను బలిహరణ చేయగానే అర్చకులు అగ్నిగుండాలను దాటడం ప్రారంభించారు. అనంతరం మల్లన్నను స్మరిస్తూ అగ్నిగుండాలను దాటి స్వామివారిని దర్శించుకు న్న శివసత్తులు, భక్తులకు ఆలయ సంప్రదాయం ప్రకారం ఈవో బాలాజీశర్మ, పునరుద్ధరణ కమిటీ సభ్యులు తదితరులు కనుములు(ఆచారం) అందించి సత్కరించారు. పలువురు భక్తులు బెల్లంపానకం, నీళ్లప్యాకెట్లను, మరికొందరు అన్నదానం వితరణ చేశారు. బండారిని పంపిణీ చేశారు.

మేడారంలో ప్లాస్టిక్ నిషేధంపై సమీక్ష



సమీక్షలో మాట్లాడుతున్న డీపీవో వెంకయ్య

మేడారం, జనవరి 22 : మేడారం మహాజాతరలో ప్లాస్టిక్ నిషేధంపై భక్తులకు అవగాహన చేసేందుకు ములుగు డీపీవో వెంకయ్య సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన మొబలైజర్లు ఇందులో పాల్గొనగా ఏటూరునాగారం ఐటీడీఏ పెసా కోఆర్డినేటర్ కొమురం ప్రభాకర్ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డీపీవో మాట్లాడుతూ మేడారం మహాజాతరకు సుమారు కోటిన్నర మంది భక్తులు మేడారం తరలివచ్చి విడిది చేస్తారని అన్నారు. వారు వదిలిన వ్యర్థాలతోపాటు ప్లాస్టిక్ అధికంగా ఉంటుందని తెలిపారు. ప్లాస్టిక్ ఫ్రీ మహాజాతరను నిర్వహించుకునేందుకు మొబలైజర్లు కృషి చేయాలన్నారు. భక్తులకు ప్లాస్టిక్ ప్రత్యామ్నాయాలను చూపడానికి స్వచ్ఛంద సేవా సంస్థలతో పాటు ఐటీడీఏ ఏటూరునాగారం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోందని అన్నారు. ఇందులో భాగంగా జ్యూట్ బ్యాగుల వినియోగంపై భక్తులకు, వ్యాపారులకు అవగాహన కల్పించాలని అన్నారు. ప్లాస్టిక్ నిషేధాన్ని పాటించని వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీవో రహీం, పెసా కమిటీ జిల్లా అధ్యక్షులు, వివిధ మండలాల అధ్యక్షులు, గ్రామపంచాయతీల మొబలైజర్లు పాల్గొన్నారు.

విద్యార్థులపై వీధికుక్కల దాడి

ఇద్దరు విద్యార్థులకు గాయాలు


శునకాల దాడిలో గాయపడిన విద్యార్థులు

సుబేదారి, జనవరి 22 : నగరంలో వీధి కుక్కల దాడులు నిత్య కృత్యమవుతున్నాయి. రెండు రోజులు దాటకముందే మళ్లీ కుక్కలు విజృంభించాయి. ఆదివారం వరంగల్ 21వ డివిజన్ లోని ఎల్‌బీ నగర్‌లో అలీ అక్బర్, అనాస్ అనే ఇద్దరు చిన్నారులపై కుక్కల దాడి చేసి గాయపరిచిన ఘటన తెలిసిందే. అలాగే గత వారం రోజుల క్రితం న్యూశాయంపేట జంక్షన్ నుంచి పద్మాక్షి టెంపుల్‌కు వెళ్లే రోడ్డు పక్కన ఉన్న కాలనీలో ముగ్గురు వ్యక్తులను గాయపరిచాయి. ఈ రెండు ఘటనలు మరువక ముందే తాజాగా సోమవారం హనుమకొండ హంటర్‌రోడ్‌లోని వెల్దండి కాలనీకి చెందిన వి. శ్రీహిత, ఎన్. దేవిప్రసాద్‌లు ఓ ప్రైవేటు పాఠశాలలో 7వ తరగతి చదువుతున్నారు. కాగా, సోమవారం ఇద్దరు ఇంటి ఆవరణలో ఆడుకుంటుండగా ఒక్కసారిగా శునకాలు మీద పడి దాడి చేసినట్లు స్థానికులు తెలిపారు. గాయపడిన విద్యార్థులకు టీటీ ఇంజక్షన్లు ఇప్పించినట్లు తెలిపారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

నయింనగర్, జనవరి 22: ఎన్‌పీడీసీఎల్ హనుమకొండ డివిజన్ 11కేవీ మెయింటెనెన్స్‌లో భాగంగా బాలసముద్రం సబ్‌స్టేషన్ పరిధిలోని బాలసముద్రం, చిల్డ్రన్స్ పార్కు ఏరియా, మునిసిపల్ కమిషనర్ క్యాంపు ఆఫీస్, ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ ప్రాంతాల్లో మంగళవారం ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నారు. ఈ మేరకు హనుమకొండ డివిజన్ ఇంజనీర్ ఎలక్ట్రికల్, ఆపరేషన్స్ జి.సాంబరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

● అలాగే ఎన్‌పీడీసీఎల్ వరంగల్ డివిజన్ 11కేవీ మెయింటెనెన్స్‌లో భాగంగా క్రిష్ణా కాలనీ, స్టేషన్‌రోడ్, వరంగల్ చౌరస్తా, రామ్‌కీ, గ్రేన్ మార్కెట్, దయానంద్ కాలనీ, లక్ష్మీపురం, శివనగర్, ఏఎస్ రెడ్డినగర్, రంగశాయిపేట, మహంకాళి గుడి ఏరియా, హంస బేకరీ, గొల్లవాడ, కుమ్మరివాడ, నాయుడు పంపు, గణపతి ఇంజనీరింగ్ కాలేజీ, పెరుకవాడ చమన్, ఎస్‌ఆర్‌ఆర్ తోట, బీరన్నకుంట, మామునూర్ టౌన్, కుమ్మరిపల్లి, గవర్నమెంట్ డైరీ ఫామ్, పీవీఎన్‌ఆర్ వెటర్నరీ కాలేజీ ప్రాంతాల్లో మంగళవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నారు. ఆదేవిధంగా రామన్నపేట, బట్టల బజార్, ఇంతేజార్‌గంజ్ పోలీస్‌స్టేషన్, ఓఎస్.నగర్, పాపయ్యపేట చమన్, దేశాయిపేట, బాలాజీనగర్, ఎంహెచ్ నగర్, నజరేత్‌పుర, కొత్తవాడ, డాక్టర్స్‌కాలనీ, బ్యాంక్ కాలనీ, మర్రివెంకటయ్య కాలనీ, రామ్‌నాథ్‌పురి, ఫిల్టర్‌బెడ్ ఏరియా ప్రాంతాల్లో ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నారు. ఈ మేరకు ఎలక్ట్రికల్, ఆపరేషన్ వరంగల్ డివిజనల్ ఇంజనీర్ శంకేశి మల్లికార్జున్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

గురుకుల ప్రవేశానికి నేడు చివరి గడువు

హనుమకొండ రూరల్, జనవరి 22 : గురుకుల విద్యాలయాల్లో 2024-25 విద్యా సంవత్సరానికి 5వ తరగతిలో చేరేందుకు ప్రవేశ పరీక్ష కోసం దరఖాస్తులకు ఈ నెల 23వ తేదీ చివరి అవకాశమని వరంగల్ రీజియన్ ప్రాంతీయ సమన్వయ అధికారి ఎస్.విద్యారాణి ఒక ప్రకటనలో తెలిపారు. www.tswreis.ac.in, www.tsswreisjc.cgg.gov.in ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

రేపు గణిత టాలెంట్ టెస్ట్


హనుమకొండ రూరల్, జనవరి 22: ఈ నెల 24న గణిత టాలెంట్ టెస్ట్ నిర్వహించాలని గణిత ఫోరం బాధ్యులు జిల్లా అధ్యక్షుడు తౌటం భాస్కర్, ప్రధాన కార్యదర్శి బోయినపల్లి మహేశ్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు ప్రభుత్వ, జిల్లా, మోడల్ స్కూల్స్, రెసిడెన్షియల్ స్కూళ్ల ప్రధానోపాధ్యాయులు, గణిత ఉపాధ్యాయులు ప్రతీ పాఠశాల నుంచి ముగ్గురు తెలుగు మీడియం నుంచి, మరో ముగ్గురు ఇంగ్లీష్ మీడియం నుంచి అనుమతించాలన్నారు. 24న ఉదయం టెస్ట్ నిర్వహించి వెంటనే ఫలితాలు ప్రకటించాలన్నారు. ప్రతి మండలం నుంచి గెలుపొందిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఈ నెల 27వ తేదీన రీజినల్ సైన్స్ సెంటర్‌లో జరిగే టాలెంట్ టెస్ట్‌కు విద్యార్థులను పంపాల్సి ఉంటుందని వారు పేర్కొన్నారు.

26న చేపట్టే కిసాన్ ర్యాలీలో పాల్గొనండి

గిర్మాజిపేట, జనవరి 22 : ప్రధాని నరేంద్రమోదీ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా సంయుక్త కిసాన్ మోర్చా ఈనెల 26న చేపట్టిన కిసాన్ వాహన ర్యాలీలో రైతులు పాల్గొనాలని మోర్చా రాష్ట్ర కన్వీనర్ పెద్దారపు రమేష్ పిలుపునిచ్చారు. సోమవారం వరంగల్ హెడ్‌పోస్టాఫీసు సమీపంలోని ఓంకార్ భవన్‌లో చిర్ర సూరి అధ్యక్షతన జరిగిన సంయుక్త కిసాన్ మోర్చా, వివిధ కార్మిక సంఘాల బాధ్యుల సమావేశంలో రమేష్ కేంద్ర రైతు వ్యతిరేక విధానాలను దుయ్యబట్టారు. కనీస మద్దతు ధర, రుణ విముక్తి చట్టాల కోసం దేశ వ్యాప్తంగా రైతు సంఘాలు సంయుక్త కిసాన్ మోర్చాగా ఏర్పడి ఉద్యమాలు చేస్తున్నాయన్నారు. ఇందులో భాగంగా ఈనెల 26న రిపబ్లిక్ డే రోజున దేశ వ్యాప్తంగా 500 జిల్లాల్లో కిసాన్ వాహన ర్యాలీలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అలాగే ఫిబ్రవరి 10న గ్రామీణ బంద్ పాటిస్తున్నట్లు చెప్పారు. 26న వరంగల్ రైల్వేస్టేషన్ నుంచి జరిగే కిసాన్ వాహన ర్యాలీలో వరంగల్ జిల్లా రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని పి.రమేష్ పిలుపునిచ్చారు. సమావేశంలో రైతు, కార్మిక, ప్రజాసంఘాల బాధ్యులు గోనే కుమారస్వామి, రాచర్ల బాలరాజు, వీరగోని శంకరయ్య కుసుంబ బాబురావు, భూక్య సమ్మయ్య,ఓదెల రాజన్న, ఈర్లపైడి తదితరులు పాల్గొన్నారు.

అయోధ్యకు పాదయాత్ర

నెక్కొండ నుంచి పాదయాత్ర చేపట్టిన సర్దార్‌సింగ్


పాదయాత్రతో బయలు దేరిన సర్దార్‌సింగ్

నెక్కొండ, జనవరి 22 : దేశంలో రా మరాజ్యం రావాలని, హిందువులందరూ సనాతన ధర్మాన్ని కాపాడాలని కోరుతూ నెక్కొండ మండలం పత్తిపాక గ్రామానికి చెందిన రైతు జరుపుల సర్దార్‌సింగ్ సోమవారం నెక్కొండ నుంచి అయోధ్యకు పాదయాత్రను చేపట్టారు. ప్రతీ హిందువు నిత్యం జైశ్రీరాం అన్నప్పుడే తన పాదయాత్ర సఫలీకృతమౌతుందన్నారు. రామ భక్తుడైన తాను శ్రీరాముడి ఆజ్ఞమేరకే తాను ఈ పాదయాత్ర చేపట్టానన్నారు. నెక్కొండ నుంచి అయోధ్యకు 1300 కిలో మీటర్లు ఉంటుందని ప్రతీ రోజు 60 నుంచి 70 కిలోమీటర్లు నడుస్తానన్నారు. ఈ పాదయాత్రను సర్దార్‌సింగ్ చెప్పులు లేకుండా చేస్తున్నారు. శ్రీ రామలింగేశ్వరస్వామి దేవాలయంలో రామభక్తులు సర్దార్‌సింగ్ యాత్ర విజయవంతం కావాలని కోరుకుంటూ ఘనంగా సన్మానించారు.

రామాలయంలో ముస్లింల పూజలు


చెన్నారావుపేటలోని శ్రీరామ ఆలయంలో పూజలు చేసిన ముస్లింలు

చెన్నారావుపేట, జనవరి 22 : అయోధ్యలో శ్రీ బాలరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ఠను పురస్కరించుకొని మండల కేంద్రంలోని శ్రీరాముని ఆలయంలో ఓ ముస్లిం కుటుంబం ప్రత్యేక పూజలను చేసింది. గ్రామానికి చెందిన మహమ్మద్ సుబాన్, నసీమా బేగం దంపతులు కుటుంబంతో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాముని విగ్రహ ప్రతిష్ఠాపన రోజున మతాలకు అతీతంగా రామునికి పూజలు చేయటంపై ఆ కుటుంబాన్ని పలువురు అభినందించారు.

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
ఫోరం మాల్ - కూకట్‌పల్లి
ఆర్.కె. - బంజారాహిల్స్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
గలేరియా - పంజాగుట్ట
ఐకాన్ - హైటెక్‌సిటీ
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్
ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి
అట్రియమ్ - గచ్చిబౌలి
ఎస్2 నోమ - మల్లాపూర్
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
ఎం.పి మాల్ - కాచిగూడ
జిఎస్ఎమ్ - మదీనగూడ
నెక్లెస్ సత్వ - కవాడిగూడ
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
మంజీరామాల్ - కూకట్‌పల్లి
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
మంత్రామాల్ - అత్తాపూర్
సుధా - శాలిబండ
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
ఏషియన్ వైష్ణవి - ఆర్.సి.పురం
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
సినీ ప్లానెట్ - కొంపల్లి
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఏషియన్ రాధిక - కాప్రా
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
మిరాజ్ సినిమాస్ - బాలానగర్
మిరాజ్ సినిమాస్ - చందానగర్
లక్ష్మీనరసింహ - మియాపూర్
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
మూవీటైమ్ - అమీర్‌పేట
ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి
టివోలి - సికింద్రాబాద్
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
షా షహెన్‌షా - చింతల్
లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్
మూవీమ్యాక్స్ - మౌలాలి
జె.పి.సినిమాస్ - చందానగర్

నేడు మునిసిపల్ సర్వసభ్య సమావేశం

తొర్రూరు, జనవరి 22:తొర్రూరు మునిసిపాలిటీ కార్యాలయంలో మంగళవారం సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు కమిషనర్ పి.సరస్వతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. చైర్మన్ రాంచంద్రయ్య అధ్యక్షతన నిర్వహించే ఈ సమావేశానికి జిల్లా అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి హాజరవుతారని, మునిసిపల్ పాలకవర్గ, కోఆప్షన్ సభ్యులు అధిక సంఖ్యలో హాజరు కావాలన్నారు. ఆయా శాఖల అధికారులు తగు నివేదికలతో సమావేశానికి రావాలని కోరారు.

యాదవ మహాసభ క్యాలెండర్ ఆవిష్కరణ

మహబూబాబాద్‌టౌన్, జనవరి 22: మహబూబాబాద్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం తెలంగాణ యాదవ మహాసభ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సూత్రపు రాజు, పట్టణ యూత్ అధ్యక్షుడు రేఖ నవీన్, ప్రధాన కార్యదర్శి దేవనబోయిన రవికుమార్, కోశాధికారి నూకల విజయ్, ప్రవీణ్ పాల్గొన్నారు.

వైద్య సిబ్బంది పనితీరు మెరుగు పర్చుకోవాలి

గార్ల, జనవరి 22: గార్ల మండల కేంద్రంలో సుదీర్ఘకాలం పాటు వైద్య సేవలు అందిస్తూ విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తున్న వైద్య సిబ్బంది తమ పనితీరును మార్చుకోవాలని కాయకల్ప డాక్టర్ల బృందం హెచ్చరించింది. సోమవారం స్థానిక సీహెచ్‌సీ ఆస్పత్రిని కాయకల్ప డాక్టర్ల బృందం తనిఖీ చేసింది. రోగుల అందుతున్న వైద్య సేవలు, వార్డుల్లో శుభ్రత, పరిసరాలతో పాటు సిబ్బంది పనితీరు, రికార్డులను పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డీసీహెచ్‌ఎస్ డాక్టర్ వెంకట్రామ్, డాక్టర్లు చింత రమేష్, చంద్రశేఖర్, సత్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

27న జిల్లా గ్రంథాలయ సర్వసభ్య సమావేశం

మహబూబాబాద్ టౌన్, జనవరి 22: మహబూబాబాద్‌లోని జిల్లా గ్రంథాలయంలో ఈ నెల 27న సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ కార్యదర్శి తూర్పాటి శ్రీలత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 27న ఉదయం 11.30 గంటలకు జిల్లా గ్రంథాలయ సంస్థ సర్వసభ్య సమావేశం ఉంటుందని చెప్పారు.

ఘనంగా జైన మందిరం ప్రారంభం



దోర్నకల్‌లో జైన మందిరాన్ని ప్రారంభిస్తున్న జైనమత పెద్దలు

డోర్నకల్, జనవరి 22: డోర్నకల్ మునిసిపల్ కేంద్రంలో నూతనంగా నిర్మించిన జైన మందిరాన్ని సోమవారం జైనమత గురువులు ప్రారంభించారు. 24 తీర్థాంకరుల విగ్రహాలను మందిరంలో ప్రతిష్ఠించారు. అనంతరం వాటికి ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా జైనులు కీర్తనలు ఆలపించారు. ఈ వేడుకల్లో జైనమత పెద్దలు మహేందర్‌జైన్, కిశోర్‌జైన్, అశోక్‌జైన్, సుమీర్‌చంద్‌జైన్, నరేందర్‌జైన్, సుశీల్‌కుమార్ జైన్, విజయజైన్, భారతిజైన్, జ్యోతి, రేణుక, మౌనిక, మ్యాగి, పవన్, సంతోష్, ప్రఫుల్ జైన్, యశోదర్‌జైన్, నిలేష్, నరేష్, రవీందర్, సురేందర్‌జైన్‌లు పాల్గొన్నారు.

శాస్త్రీయ దృక్పథాన్ని కలిగి ఉండాలి

మహబూబాబాద్ టౌన్, జనవరి 22 : ప్రతీ విద్యార్థి శాస్త్రీయ దృక్పథాన్ని కలిగి ఉండాలని ముడుపుగల్ పాఠశాల హెచ్‌ఎం జిలకర శ్రీనివాస్ అన్నారు. మహబూబాబాద్ మండలం ముడుపుగల్ పాఠశాలలో సోమవారం జనవిజ్ఞాన వేదిక(జేవీవీ) ఆధ్వర్యంలో నిర్వహించే చెకుముకి టాలెంట్ టెస్ట్ కరపత్రాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని, శాస్త్రీయ ఆలోచనలు పెంపొందించేందుకు జేవీవీ కృషి అభినందనీయమన్నారు. కార్యక్రమంలో జేవీవీ బాధ్యులు మేకల కమార్, ఇంద్రకంటి ఇద్దయ్య, తేలుకుంట్ల సునిత పాల్గొన్నారు. అలాగే జమాండ్లపల్లి పాఠశాలలో 8, 9, 10 తరగతుల విద్యార్థులకు చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం వెంకటేశ్వర్లు, నాయకుడు తడక మల్ల బ్రహ్మం మాట్లాడుతూ ఈ టెస్టులతో ఆలోచన దృక్పథం పెంపొందుతుందన్నారు.

● కురవి : పోటీ పరీక్షలతో విద్యార్థుల్లో జ్ఞానం పెరుగుతుందని జన విజ్ఞాన వేదిక జిల్లా కన్వీనర్ వెంపటి విజయ్‌కుమార్ అన్నారు. కురవి జడ్పీహెచ్ఎస్‌లో సోమవారం చెకుముకి టాలెంట్ టెస్ట్‌ను 8, 9, 10 తరగతులకు నిర్వహించారు. హెచ్‌ఎం వహీద్, ఉపాధ్యాయులు శ్రీధర్, లక్ష్మయ్య, నర్సింహాచారి, వెంకన్న, రవీందర్, ప్రభాకర్, కుమారస్వామి, విజయలక్ష్మి, జ్యోతి, కళావతి, ఉదయమ్మ పాల్గొన్నారు.

మార్మోగిన రామ నామం

(5వ పేజీ తరువాయి)

నినాదంతో భక్తులు హోరెత్తించారు. అయోధ్యలో బాలరాముడి ప్రాణప్రతిష్ఠ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ శాశ్వత చైర్మన్, మాజీ ఎంపీ ఆర్.సురేందర్‌రెడ్డి, ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రాంచంద్రునాయక్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని, అయోధ్యలో బాలరాముడి ప్రాణప్రతిష్ఠ చేయడం ఎంతో సంతోషకరమన్నారు. అనంతరం భక్తులకు ఆలయ నిర్వాహకులు మహా అన్నదానం చేపట్టారు. మరిపెడ మండల కేంద్రంలో జైశ్రీరామ్ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు వెంకటశ్రీమన్నారాయణ చార్యులు, నల్లాన్‌చక్రవర్తుల లక్ష్మణాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ వేడుకల్లో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి నూకల నరేష్‌రెడ్డి, ఎన్నారై వంటికొమ్ము రాంచంద్రారెడ్డి, వంటికొమ్ము యుగేందర్ రెడ్డి, వల్లూరి కృష్ణారెడ్డి, గుండగాని వేణు, ఆలయ నిర్వాహకులు గంట్ల రంగారెడ్డి, వెంపటి లక్ష్మీనారాయణ, గర్రెపెల్లి జానకిరామయ్య, ఒబిలిశెట్టి శ్రీనివాస్, బూరుగుల దిలీప్,అభినవ్‌రెడ్డి పాల్గొన్నారు.

● మరిపెడ మండలంలోని ఎడ్జెర్ల, గుండెపుడి, ఎలమంచిలి తండాలో అయోధ్య రాముడి అక్షింతలను పంపిణీ చేసి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలను చేపట్టారు. వేడుకల్లో పూజారులు సముద్రాల వెంకటలక్ష్మీనర్సింహాచార్యులు, సర్పంచ్ పార్వతి మంగీలాల్, ప్రవీణ్‌నాయక్, భద్రునాయక్, రమేష్, వెంకన్న, రెడ్డి, మహేందర్, హుస్సేన్, సికిందర్, అఖిల్, మహేందర్, లాల్‌సింగ్ పాల్గొన్నారు.

● చిన్నగూడూరు మండలంలోని రామాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

● నర్సింహులపేటలో యోగానంద లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకల్లో ఎస్సై సతీష్, ఆలయ చైర్మన్ రమేష్, సర్పంచ్ రజిత, ఎంపీటీసీ అనురాధ, భక్తులు పాల్గొన్నారు.

● పెద్దవంగర సీతారామచంద్రస్వామి ఆలయంలో ఎంపీపీ ఈదురు రాజేశ్వరి, ఎస్సై రాజు, కేతిరెడ్డి సోమినర్సింహారెడ్డి,వెంకట్రామయ్య, రాములు, శ్రీనివాస్, సమ్మయ్య హరికృష్ణ పాల్గొన్నారు.

● తొర్రూరు మండలం నాంచారిమడూరు, మాటేడు, హరిపిరాల, అమ్మాపురం గ్రామాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాంచారిమడూరు శివాలయంలో మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, జడ్పీటీసీ శ్రీనివాస్, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

● డోర్నకల్ మునిసిపల్ కేంద్రంలో హనుమాన్ దేవాలయం నుంచి రైల్వే రామాలయం వరకు యువకులు ద్విచక్ర వాహన ర్యాలీ చేపట్టారు. రామాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. కౌన్సిలర్ పోటు జనార్దన్, కొత్త వీరన్న, మల్లం సతీష్, గాజుల వేణు, గణేష్‌ఠాకూర్ పాల్గొన్నారు.

● గంగారం మండలంలోని కోమట్లగూడెం కోదండరామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా సైప సురేష్, ప్రతాపని శ్రీకాంత్, సర్పంచ్ సరోజిని, పల్లె సురేష్ పాల్గొన్నారు.

● కొత్తగూడ మండలంలోని ఓటాయి, వేలుబెల్లి, పొగుళ్లపల్లి రామాలయంలో పూజలు నిర్వహించారు. కొత్తగూడలో శోభాయాత్ర చేపట్టారు.

● నెల్లికుదురు మండల కేంద్రంతో పాటు రంగనాయక ఆలయంలో, మదనతుర్తి కోదండ రామాలయంలో, శ్రీరామగిరిలోని శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయంలో, రామన్నగూడెంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా వేడుకల్లో ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి, సర్పంచ్ బీరవెల్లి యాదగిరిరెడ్డి, ఎంపీటీసీ వెన్నాకుల వాణి, వలబోజు వెంకటేశ్వర్లు, ఎ.సుభాషిణికళాధర్‌రాజు, జి.మల్లేష్ పాల్గొన్నారు.

● కేసముద్రంలోని రామమందిరంలో భారీ ఎల్‌ఈడీ స్ర్కీన్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం వీక్షించారు. తొలుత శ్రీరాముడి విగ్రహంతో శోభాయాత్ర నిర్వహించారు. అన్నదానం చేపట్టారు. కేసముద్రం విలేజ్, కల్వలలో భక్తులు శోభాయాత్ర వైభవంగా నిర్వహించారు.

● కురవి మండలం కందికొండలోని పురాతన శివాలయంలో డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్.రెడ్యానాయక్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్‌నాయకులు బజ్జూరి పిచ్చిరెడ్డి, గుగులోతు రవినాయక్, బండి యతిరాజ్, బండి మాదయ్య, సీహెచ్.నర్సయ్య, సురేష్, మహేష్ పాల్గొన్నారు. కురవిలో భక్తులు శోభాయాత్రను నిర్వహించగా, సకినాల భద్రయ్య, మేక నాగిరెడ్డి, వద్దుల మహేందర్‌రెడ్డి, బాదె నాగయ్య, అవిరె మోహన్‌రావు, బాజ వీరభద్రం, కర్నాటి వాసు, శ్రీరాం వెంకన్న, శ్రీను, ప్రకాశ్, కృష్ణమూర్తి, వేమిశెట్టి సంతోష్, మహేష్ పాల్గొన్నారు.

● గూడూరులోని లక్ష్మీనారాయణస్వామి దేవాలయంలో ఎల్‌ఈడీ స్ర్కీన్ ఏర్పాటు చేశారు. అయోధ్యలో బాలరాముడి ప్రాణప్రతిష్ఠ ఉత్సవాన్ని భక్తులు కనులారా వీక్షించారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు.

● గార్ల మండల కేంద్రంతో పాటు బుద్దారం, హన్యతండాల్లో భక్తులకు అన్నదానం చేపట్టారు. గార్లలో శ్రీరాముడి భక్తులు శోభాయాత్ర నిర్వహించారు. ఈ వేడుకల్లో సర్పంచ్ అజ్మీర భన్సీలాల్, జడ్పీటీసీ జాటోతు ఝాన్సీలక్ష్మి, కమల్‌కుమార్ అగర్వాల్, జితేందర్‌కుమార్ అగర్వాల్, మనోజ్ కుమార్ అగర్వాల్, విశాల్‌జైన్, కట్ట రమేష్, గంగావత్ లక్ష్మణ్‌నాయక్ పాల్గొన్నారు.



మహబూబాబాద్‌లో శ్రీసీతారామచంద్రస్వామి ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా తీసుకువస్తున్న పాతబజారు స్టేషన్‌రోడ్ వ్యాపారులు



కేసముద్రంలో శోభాయాత్ర నిర్వహిస్తున్న భక్తులు



కురవి మండలం కందికొండలో పూజలు చేస్తున్న డీఎస్.రెడ్యానాయక్



మహబూబాబాద్‌లో వాసవి వనిత క్లబ్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన వేషధారణ పోటీల్లో చిన్నారులకు బహుమతులు అందజేసిన నిర్వాహకులు



దోర్నకల్‌లో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న యువకులు



మహబూబాబాద్ శ్రీరామాలయంలో దీపాలు వెలిగిస్తున్న భక్తులు



మహబూబాబాద్ మార్వాడీ సత్రంలో శ్రీరాముడు, లక్ష్మణుడు, సీత వేషధారణలో ఉన్న చిన్నారులను అభినందిస్తున్న ట్రైయినీ ఐపీఎస్

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

గార్ల, జనవరి 22: మండలంలోని పుల్లూరు గ్రామ సమీపంలో గల రైల్వే మోరి పైనుంచి పడిన ఓ వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఎస్సై నిమ్మతోట జీనత్‌కుమార్ తెలిపిన ప్రకారం... పుల్లూరు గ్రామానికి చెందిన చిలుకూరి చంద్రయ్య(41) ఈ నెల 1న రైల్వే మోరిపై కూర్చోగా ప్రమాదవశాత్తు కింద పడిపోయాడు. తీవ్ర గాయాలు కావడంతో చంద్రయ్యను ఖమ్మంలోని ప్రవేటు ఆస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. ఆయన కుమారుడు రామ్‌చరణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జీనత్‌కుమార్ తెలిపారు.

హత్యాయత్నం కేసులో ముగ్గురి అరెస్టు

నెల్లికుదురు, జనవరి 22: మండలంలో ఓ వ్యక్తిపై హత్యాయత్నం కేసులో సోమవారం ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఎస్సై క్రాంతికిరణ్ తెలిపారు. బంజరలో ఈ నెల 19న నీళ్ల ట్యాంకు వద్ద పాత కక్షలతో బానోత్ క్రాంతికుమార్‌పై అదే గ్రామానికి చెందిన బానోత్ నెహ్రూ, మాలోత్ యాకూబ్, గుగులోత్ సతీష్ ముగ్గురు కలిసి కత్తితో దాడి చేయగా తలకు తీవ్ర గాయాలయ్యాయి. 20న బాధితుడు బానోత్ క్రాంతికుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పై ముగ్గురిని అరెస్టు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

హామీలను అమలు చేయాలి

కేసముద్రం, జనవరి 22: కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ ఎంసీపీఐ(యూ) అనుబంధ ఏఐకేఎఫ్, ఏఐఏడబ్ల్యూఎఫ్, మైదాన ప్రాంత గిరిజన సంఘాల ఆధ్వర్యంలో కేసముద్రం తహసీల్దార్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకుడు జాటోత్ బిచ్చానాయక్ మాట్లాడుతూ రూ.2లక్షల రుణమాఫీ, రైతుభరోసా కింద రూ.15వేల పెట్టుబడి సహాయం, పంట ఉత్పత్తులకు బోనస్ సౌకర్యాలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో ఎం.వీరయ్య, ఎస్‌కె.పాషా పాల్గొన్నారు.

అన్నదానం మహాదానం

ప్రభుత్వ విప్ రాంచంద్రునాయక్

కురవి, జనవరి 22 : అన్నదానం మహాదానమని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రాంచంద్రునాయక్ అన్నారు. కురవి మండల కేంద్రంలో శ్రీరామాలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన సోమవారం రాత్రి ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంబటి వీరభద్రం, నాయకులు ఎర్ర నాగేశ్వర్‌రావు, ఎస్.రాజేందర్‌కుమార్, సకినాల భద్రయ్య, కర్నాటి వాసు, ఓంప్రకాష్ పాల్గొన్నారు.

పారదర్శకంగా సేవలందించాలి

జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

గూడూరు, జనవరి 22 : ప్రభుత్వ ఆస్పత్రులు, పాఠశాలల్లోని క్షేత్రస్థాయి అధికారులు పారదర్శకంగా సేవలందించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. మండలంలోని అయోధ్యపురం, తీగలవేణి, గూడూరు ప్రభుత్వ ఆస్పత్రులు, పాఠశాలలను సోమవారం తనిఖీ చేశారు. గర్భిణుల వివరాలను ఆన్‌లైన్‌లో పరిశీలించారు. ఆపరేషన్ థియేటర్, జనరల్ వార్డులను సందర్శించారు. పాఠశాలల్లో ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లో విద్య, వైద్యం సంక్రమంగా అందించాలన్నారు. ప్రతి ఉద్యోగి సమయపాలన పాటించాలన్నారు. ఆస్పత్రులు, పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పదో తరగతి వార్షిక పరీక్షల్లో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో అంబరీష, డీఈవో రామారావు, ఎంపీడీవో రోజారాణి, తహసీల్దార్ అశోక్‌కుమార్, వైద్యాధికారులు వీరన్న, యమున, శ్వేత, వడ్డెబోయిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



అయోధ్యపురం పీహెచ్‌సీలో వైద్యులతో మాట్లాడుతున్న కలెక్టర్

దేశాభివృద్ధి గణితంపైనే ఆధారపడి ఉంది

తొర్రూరు, జనవరి 22 : దేశాభివృద్ధి గణిత శాస్త్రంపై ఆధారపడి ఉందని విద్యాశాఖ నోడల్ అధికారి మహంకాళి బుచ్చయ్య, గణిత టాలెంట్ టెస్టు జిల్లా అధ్యక్షుడు మచ్చ సోమయ్య అన్నారు. సోమవారం తొర్రూరు డివిజన్ కేంద్రంలో జిల్లా స్థాయి గణిత టాలెంట్ టెస్టుకు వారు హాజరై మాట్లాడుతూ జీవితంలో గణితం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. రోజువారి పనిలో ప్రతి ఒక్కరూ శ్రామికుడి నుంచి దేశ అభివృద్ధికి ప్రణాళికలు వేసే ఆర్థిక మంత్రి వరకు గణితం ఉపయోగించాల్సిందేనని అన్నారు. మానవుడి జీవితంతో గణితం ముడిపడి ఉందని, గణిత విద్యను విద్యార్థులు శ్రద్ధతో నేర్చుకుని జీవితంలో ఉన్నత స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. గణిత శాస్త్రవేత్త రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. జిల్లా స్థాయిలో నిర్వహించిన ఈ టాలెంట్ టెస్టుకు 95 మంది విద్యార్థులు తమ సామర్థ్యాన్ని పరీక్షించుకోగా, తెలుగు మీడియం నుంచి 33 మంది, ఇంగ్లీష్ మీడియం నుంచి 62 మంది హాజరయ్యారు. తెలుగు మీడియంలో ప్రథమ స్థానం కె.సాత్విక్ (జడ్పీహెచ్ఎస్ చిన్నగూడూరు), ఇంగ్లీష్ మీడియంలో ప్రథమ స్థానం పి.కౌషల్ (జడ్పీహెచ్ఎస్ కంబాలపల్లి), ప్రత్యేక కేటగిరీలో ప్రథమ స్థానంలో పి.కీర్తన (టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ మహబూబాబాద్) నిలిచినట్లు తెలిపారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. కార్యక్రమంలో వాసవిక్లబ్ జిల్లా ఇన్‌చార్జి గౌరీశంకర్, వాసవి క్లబ్ టీచర్స్ అధ్యక్షుడు మచ్చ సోమయ్య, అధ్యక్షుడు బిజ్జాల అనిల్, కార్యదర్శి రాము, వివిధ మండలాల గణిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆలయ పునఃనిర్మాణం అభినందనీయం

ప్రత్యేక పూజలు నిర్వహించిన డీఎస్పీ వెంకటేశ్వరబాబు

తొర్రూరు, జనవరి 22 : అయోధ్యలో నిర్మిస్తున్న రామ మందిరంలో బాలరాముడి విగ్రహాన్ని పునఃప్రతిష్ఠించి దేశ వ్యాప్తంగా ప్రత్యేక పూజలు చేపట్టడం అభినందనీయం అని తొర్రూరు డీఎస్పీ వెంకటేశ్వర బాబు అన్నారు. సోమవారం అయోధ్యలో రామ్ లల్లా విగ్రహ ప్రతిష్ఠాపన సందర్భంగా డివిజన్ కేంద్రంలోని రామాలయంలో పునః నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో అభిషేకాలు, అష్టోత్తర పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన డీఎస్పీ వెంకటేశ్వర బాబు మాట్లాడుతూ 500 ఏండ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత రామ మందిరం కళ సాకారం అయిందని, నిర్వాహకులు ఆలయంలో ఏర్పాటు చేసిన ఎల్‌ఈడీ స్ర్కీన్‌లు, ప్రత్యేక పూజలు భక్తులకు సౌకర్యాలు కల్పించడం ఎంతో అభినందనీయమని అన్నారు. పూజ అనంతరం సుమారు 2000మంది భక్తులకు తీర్థప్రసాద వితరణ చేపట్టారు. ఆధ్యాత్మిక గాయకుడు కృపాకర్ రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన భజనలు, సంకీర్తనలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఆలయ ప్రాంగణం జై శ్రీరామ్ నినాదంతో నిండిపోయింది. చిన్నారుల కూచిపూడి నృత్యాలు, కోలాటాలు, వేద మంత్రాలతో వైభవోపేతంగా జరిగింది. అనంతరం పుర వీధుల్లో స్వామివారి విగ్రహాలను శోభాయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో పునః నిర్మాణ కమిటీ సభ్యులు కల్లూరి నాగేంద్రచారి, గోపారపు నాగేశ్వర్‌రావు, నాగశివ ప్రసాద్, బి.శంకర్, చాంబర్ అధ్యక్షుడు మచ్చ సురేష్, ఎస్సై జగదీష్, డాక్టర్ శారద పాల్గొన్నారు.

లయన్స్ ఆధ్వర్యంలో అన్నదానం

కేసముద్రం, జనవరి 22: కేసముద్రంలో సోమవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వోలం సత్యనారాయణ సహకారంతో ఆయన సతీమణి లక్ష్మీకాంతం జ్ఞాపకార్థం అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు బెజ్జం ప్రేమ్‌కుమార్, వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ కె.చంద్రశేఖర్, యర్రం శ్రీరాములు, చింతా కరుణాకర్, సత్యనారాయణ, ప్రభాకర్, వెంకటేష్, వెంకటరమణ పాల్గొన్నారు.

నేడు మానుకోటకు తీన్మార్ మల్లన్న

మహబూబాబాద్ టౌన్, జనవరి 22: నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో మహబూబాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఈ నెల 23న మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహించే సమావేశానికి తీన్మార్ మల్లన్న రానున్నారని కాంగ్రెస్ పార్టీ అర్బన్ అధ్యక్షుడు ఘనపురపు అంజయ్య ఒక ప్రకటనలో తెలిపారు. డీసీసీ అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి ఆదేశాలతో ఎమ్మెల్యే మురళీనాయక్ నేతృత్వంలో నిర్వహించే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సమావేశానికి నియోజకవర్గంలోని ప్రముఖులు, పట్టభద్రులు, కాంగ్రెస్ నాయకులు హాజరు కావాలని కోరారు.

ఏడుగురికి జైలు శిక్ష

మరిపెడ, జనవరి 22 : మరిపెడ పూర్వపు మండలంలోని జయ్యారం గ్రామానికి చెందిన ఏడుగురికి తొర్రూరు కోర్టు న్యాయాధికారి మట్ట సరిత ఏడాది జైలుశిక్ష, రూ.1,100 జరిమానా విధిస్తూ సోమవారం తీర్పు వెల్లడించారని మరిపెడ ఎస్సై తహెర్ తెలిపారు. 2015 సంవత్సరంలో జయ్యారం పాఠశాలల వంట ఏజెన్సీ కోసం డ్వాక్రా మహిళలపై ఈ నిందితులు దాడి చేసి గాయపర్చారు. అప్పటి ఎస్సై వై.కృష్ణకుమార్ కేసు నమోదు చేసి చార్జిషీట్ దాఖలు చేశారు. జయ్యారం గ్రామానికి చెందిన నాన్నం నర్సమ్మ, అప్పనబోయిన మధునమ్మ, అప్పనబోయిన పాపమ్మ, మంకెన సైదమ్మ, దుండిగల భద్రయ్య, గంగరబోయిన పుల్లమ్మ, అండెం ఉప్పల్‌రెడ్డికి తొర్రూరు కోర్టు న్యాయాధికారి శిక్ష విధించారు. సాక్షులను ప్రవేశపెట్టిన మరిపెడ పీఎస్ కోర్టు కానిస్టేబుల్ రాంనారాయణను డీఎస్పీ వెంకటేశ్వరబాబు, సీఐ రాజు, ఎస్సై తహెర్ అభినందించారు.

జీపీ సిబ్బంది వేతనాలు విడుదల చేయాలి

మహబూబాబాద్ రూరల్, జనవరి 22: గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న సిబ్బంది పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలని ఇఫ్టూ అనుబంధ తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు పాడియా బీకు డిమాండ్ చేశారు. ఈ నెల 28న వనపర్తి జిల్లా కేంద్రంలో జరిగే తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభల పోస్టర్లను సోమవారం మానుకోటలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీకు మాట్లాడుతూ గత ప్రభుత్వం అనేక కారణాలతో జీపీ సిబ్బంది వేతనాలను ఇవ్వకుండా పెట్టింగ్‌లో పెట్టిందని చెప్పారు. తక్షణమే విడుదల చేసి జీపీ సిబ్బందిని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఇఫ్టూ నాయకులు భాస్కర్‌రెడ్డి, యాకయ్య, ప్రవీణ్, వెంకన్న, బలరాం పాల్గొన్నారు.

మోడల్ స్కూల్‌లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

డోర్నకల్, జనవరి 22 : మండలంలోని మోడల్ స్కూల్‌లో 6వ తరగతి, 7 నుంచి 10వ తరగతి వరకు మిగిలివున్న సీట్లను భర్తీ చేసేందుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కృష్ణభాను సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 6వ తరగతిలో చేరే విద్యార్థులకు ఏప్రిల్ 7న ఉదయం 10 నుంచి 12గంటల వరకు ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు. 7 నుంచి 10వ తరగతి వారికి మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల వరకు పరీక్ష ఉంటుందన్నారు. ఫిబ్రవరి 22 వరకు గడువు ఉందని ఆమె పేర్కొన్నారు.

రాష్ట్ర స్థాయి సైన్స్‌ఫెయిర్‌కు విద్యార్థినుల ఎంపిక

ఇనుగుర్తి, జనవరి 22: ఇనుగుర్తిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న హిమవర్షిణి, ఇందు అనే విద్యార్థినులు రాష్ట్ర స్థాయి సైన్స్‌ఫెయిర్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ భాగ్యమ్మ తెలిపారు. ఇటీవల మహబూబాబాద్ జిల్లా స్థాయిలో నిర్వహించిన సైన్స్ అండ్ టెక్నాలజీ ఫర్ సొసైటీ కంప్యూటేషన్ థింకింగ్ అనే అంశంపై ఆన్‌లైన్‌లో ప్రాజెక్టును రికార్డు చేసి జిల్లా స్థాయికి పంపించారు. జిల్లా స్థాయిలో హిమవర్షిణి, ఇందు ప్రతిభ కనబరిచి ప్రథమ బహుమతి గెలుచుకుని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు చెప్పారు. రాష్ట్ర స్థాయి సైన్స్‌ఫెయిర్ పోటీలకు ఎంపికైన విద్యార్థినులను ఉపాధ్యాయులు సోమవారం పాఠశాలలో అభినందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వెంకయ్య, ఉపాధ్యాయులు శ్రీలత, గీత, అనసూర్య వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చెంచుల జీవన విధానంపై విద్యార్థుల పర్యటన

పెద్దవంగర, జనవరి 22 : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన 7వ తరగతి విద్యార్థులు హిందీ సబ్జెక్టుకు చెంచుల జీవన విధానంపై ఉపాధ్యాయులు ఎండీ షౌకత్ అలీతో కలిసి క్షేత్రస్థాయి పర్యటన చేశారు. సోమవారం చెంచుల నివాసం ఉంటున్న వారి వద్దకు వెళ్లి చెంచుల చేస్తున్న వృత్తి, వారి ఆహారపు అలవాట్లను, జీవన విధానం, వేషధారణ విధానాలను అడిగి తెలుసుకున్నారు. ఈ క్షేత్ర స్థాయి పర్యటనల ద్వారా విద్యార్థులకు ప్రత్యక్షంగా అనుభూతి పొందుతారని ఉపాధ్యాయులు తెలిపారు. ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ప్రకాష్, నాగవాణి తదితరులు పాల్గొన్నారు.

రాహుల్‌గాంధీ యాత్రను అడ్డుకోవడం సిగ్గుచేటు

తొర్రూరు, జనవరి 22 : దేశ సంక్షేమం కోసం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చేపట్టిన జోడో యాత్రను అడ్డుకోవాలనుకోవడం సిగ్గుచేటని కాంగ్రెస్ మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు చుంచు సంతోష్, సోమ రాజశేఖర్ అన్నారు. అయోధ్యలో బాలరాముడి ప్రాణప్రతిష్ఠ వేళ అసోంలోని శంకర్ దేవస్త్ర ఆలయాన్ని సందర్శించేందుకు వెళ్లిన రాహుల్‌గాంధీని స్థానిక నాయకుల ప్రోద్బలంతో పోలీసులు అడ్డుకోవడం సిగ్గుచేటన్నారు. దానికి నిరసనగా తొర్రూరు డివిజన్ కేంద్రంలో సోమవారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాహుల్‌గాంధీ యాత్రను అడ్డుకోవాలని చూస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. నాయకులు మేకల కుమార్, గజానంద్, రోజ, ప్రభుదాస్, రాము, అచ్చిరెడ్డి, నరేందర్‌రెడ్డి, శ్రీనివాస్, సదాకర్ పాల్గొన్నారు.

26న రైతాంగ ర్యాలీని జయప్రదం చేయండి



సమావేశంలో మాట్లాడుతున్న జగ్గన్న

మహబూబాబాద్ టౌన్, జనవరి 22 : రైతాంగ సమస్యల పరిష్కారానికి ఈ నెల 26న జిల్లా కేంద్రంలో జరుపతలపెట్టిన రైతాంగ ర్యాలీని జయప్రదం చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా(ఎస్‌కేఎం) జిల్లా నాయకులు మల్యారు జగ్గన్న, సనప సోమ్మన్న, జిసక్క, మేక వీరన్న పిలుపునిచ్చారు. మహబూబాబాద్‌లోని న్యూడెమోక్రసీ కార్యాలయంలో సోమవారం సంయుక్త కిసాన్ మోర్చా కన్వీనింగ్ కమిటీ సమావేశాన్ని ఉమ్మగాని సత్యం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రెండేళ్ల క్రితం మూడు నల్ల వ్యవసాయ చట్టాలను రద్దు చేస్తున్నట్లుగా పార్లమెంట్‌లో ప్రకటించిందని చెప్పారు. ఆ సమయంలో రైతు సంఘాలు పలు డిమాండ్లను ప్రభుత్వం ముందుంచి రెండేళ్లు గడుస్తున్నా ఏ ఒక్కటి నెరవేర్చ లేదని విమర్శించారు. ఢిల్లీ పోరాటంలో అమరులైన 763 మందికి ఒక్కొక్కరికి రూ.50 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, అదేవిధంగా 50 ఏళ్లు నిండిన ప్రతీ రైతుకు నెలకు రూ.10వేలు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో గుజ్జు దేవేందర్, ఎస్కే.బాబన్న, వీరన్న చింతకుంట్ల వెంకన్న, ఎస్కే.తాజ్‌పాషా, పెండ్ల యాకన్న పాల్గొన్నారు.